జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 20,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

## ఇంటర్ పరీక్ష సరళిని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మార్చి 19 (ప్రజాజ్యోతి) :** స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష తీరును బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల గురించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డిఐఈఓ జితేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో, మార్చి 19 (ప్రజాజ్యోతి):**

ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు.

వివరాలు 2లో..

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**భీమదేవరపల్లి మార్చి 19 ప్రజా జ్యోతి :**



వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని వరంగల్ సిపి తెలిపినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. సిపి ఆదేశానుసారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

## హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి

### - జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.



## 10వ తరగతి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి..

**వరంగల్ బ్యూరో, మార్చి 19 (ప్రజాజ్యోతి):**
ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏ ఎన్ ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. 8

## అంబేద్కర్,పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింత వెంకన్న



**మరిపెడ,మార్చి19(ప్రజాజ్యోతి) :** తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల, అంబేద్కర్ పూలే మహాజన సంఘం (ఏపీఎంఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చింత వెంకన్నను నియమిస్తూ ఆ సంఘం ఫౌండర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంతూరి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందించినట్లు చింత వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తనని నియమించినందుకు రెండు రాష్ట్రాల ఫౌండర్,వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్, కి కృతజ్ఞతలు తెలిపారు. 3

## విద్యార్థులకు పరీక్షా సమాగ్రి అందజేత



**మరిపెడ,మార్చి19(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని పై చదువులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు వారి కష్టం వృథా కాకుండా సమయపాలన పాటించి చదువుపై దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నిర్మల, వారితో పాటు ఉపాధ్యాయులు మధు , వెంకట్,అనిల్ కుమార్,వెంకన్న, వీరారం గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర యాదగిరి, యువ నాయకులు అజ్మీర బావ్ సింగ్ నాయక్,గోపి,రవి గ్రామ నాయకులు యువకులు,వారితో పాటు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# హాస్టల్‌లో మెరుగైన సౌకర్యాలు ఉండాలి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చ్ 19 (ప్రజా జ్యోతి):**
హాస్టల్ లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండలోని నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డిని ,హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిలో విద్యార్థుల కోసం తయారు చేసే భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏ ఏ కళాశాలలో చదువుతున్నారు, ఏఏ ప్రాంతాలకు చెందినవారు ,కళాశాలకు ఎలా వెళ్తున్నారని అడిగి తీసుకుంటూ స్టడీ అవర్స్ జరుగుతున్నాయా ,ఉదయం, మధ్యాహ్నం ,సాయంత్రం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు .వాటర్ సప్లై ఎలా ఉంది ,ఫుడ్ కమిటీ ఉందా మెనూ ప్రకారం హాస్టల్లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు .కళాశాలకు వెళ్లి వచ్చిన తర్వాత హాస్టల్ వార్డెన్ అనుమతి లేనిదే బయటికి వెళ్లొద్దని విద్యార్థులకు మెనూ ప్రకారంగా సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ వెల్ఫేర్ అధికారి ,హాస్టల్ వార్డెన్ ,సిబ్బంది ,విద్యార్థులు ,తదితరులున్నారు.



# లంక భూముల్లో గిరిజనేతరుల పట్టాలను రద్దు చేయాలి

**వెంకటాపురం,మార్చి19 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం అంకన్నగూడెం,రామచంద్రపురం,వీరభద్రవరం గ్రామాలకు చెందిన సుమారు మూడువందల ఎకరాల లంక భూములలో ఇద్దరు వ్యక్తులు ముప్పైఐదు ఎకరాలకు పొందిన అక్రమ పట్టాదారి పాసుబుక్కులను వెంటనే రద్దు పరచాలని,50 సంవత్సరాలు పైగా సాగులో ఉన్న గిరిజనులకు పట్టాదారి పాస్ బుక్కులను అందజేయాలని మండల మాజీ జడ్పిటిసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వంకా రాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సిపిఎం మండల నాయకులతో కలిసి లంక భూములను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గిరిజన కుటుంబాలు లంక భూములపై వివిధ రకాల పంటలు పండిస్తూ సాగు చేసుకుంటున్నారని,2020లో గిరిజేతరులకు హఠాత్తుగా లంక భూములలో 35 ఎకరాలకు పట్టాదారి పాస్ బుక్కులు ఎలా వచ్చాయని,గోదావరి ఇసుక మేటలు వేసిన ప్రదేశంలోనే వారికి భూములు ఉండటం ఏమిటి అని ప్రశ్నించారు. వీరభద్రవరం గ్రామానికి చెందిన కొంతమంది లంక భూములపై కన్నేసి అక్రమ పద్ధతిలో గిరిజనేతరులకు పట్టాదారి పాసుబుక్కులు తయారు చేయించడంలో కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. వీరికి తోడు 2020 రెవెన్యూ బ్యాచ్ తాసిల్దార్,సర్వేర్,అగ్రికల్చర్ ఆఫీసర్ తోపాటు జాయింట్ ఇన్స్పెక్షన్ టీం,అందరూ కలిసి కుమ్మక్కై గిరిజన భూములలో ఇసుక మేటలు వేసిన ప్రాంతాన్ని గుర్తించి తమ అనుకున్న వారికి పట్టాలు చేయించారని అన్నారు. గత వారం రోజులుగా గోదావరి నదిలో సుమారు మూడు కిలోమీటర్ల మేర 40 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తుంటే మేము వారికి అడ్డు తగలగా,స్థానిక తాసిల్దార్ కు లక్షల రూపాయలు ముట్ట చెప్పామని మీ ఇష్టం ఉన్నవారికి చెప్పుకోండి మేము మాత్రం రోడ్డు నిర్మాణం ఆపమని బహిరంగగానే అంటున్నారని తెలిపారు. గిరిజన చట్టాలకు,నిబంధనలకు వ్యతిరేకంగా భారీ యంత్రాలతో,మిషన్లతో పనులు చేస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో స్థానిక తాసిల్దార్ ను సంప్రదించగా మాకు ఎటువంటి సంబంధం లేదని చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. 35 ఎకరాల్లో సుమారు నాలుగు లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుకను అక్రమ పద్ధతిలో గోదావరి నుండి తోడేస్తున్న వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని,ఉన్నతాధికారులు ఈ విషయంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని కోరారు. లంక భూముల్లో ఇసుక ర్యాంపును రద్దు చేయాలని,లేకపోతే దశల వారి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు,గ్రామస్తులు కుంజా ముత్తయ్య,గొంది రమణయ్య,సంతోష్,సమ్మయ్య పాల్గొన్నారు.



# రాయపర్తిలో ఎమ్మార్పీఎస్ ,ఎం.ఎస్పి సంబరాలు

**రాయపర్తి, మార్చి 19, ప్రజాజ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఎస్పి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఐత జంపి మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అమలుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై మాట్లాడి బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది .కాబట్టి బిల్లు పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు .మాదిగ అమరవీరుల కు అంకితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజు మాదిగ ఎం.ఎస్పి మండల అధ్యక్షుడు వశపాక కుమార్ మాదిగ దళిత రత్న అవార్డు గ్రహీత గబ్బెట బాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, కందికట్ల శ్రీనివాస్ ,ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు సీన పెల్లి రమేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పిరని రాజు మాదిగ ,కందికట్ల హరిబాబు మాదిగ ,కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ టౌన్ పిరని ప్రవీణ్ మాదిగ, అయిత చందు మాదిగ, అయిత శ్రీనివాస్ మాదిగ, గుండె రాకేష్ మాదిగ, అయిత రంజిత్ మాదిగ, గౌరీ రంజిత్ మాదిగ , పాల్గొన్నారు.





## ఎస్సీ వర్గీకరణ బిల్లు హర్షణీయం



**రఘునాథపల్లి, మార్చి, 19(ప్రజాజ్యోతి):** శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం హర్షణీయమని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ మాదిగల ఆర్థిక స్థితి గతులపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి మద్దతు పలుకుతున్నదని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 2014లోనే ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నాన్చివేత ధోరణిని నిరసిస్తూ అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రాన్ని ప్రశ్నించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎస్సిల జనాభను సమగ్రంగా సేకరించి అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయితే ప్రభుత్వ ఉద్యో గాల్లో రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరడానికి మందకృష్ణ మాదిగ, పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి, అండగా ఉన్న సమాజానికి ముసిపట్ల విజయ్ ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పట్ల కెవిపిఎస్ హర్షం

**-జిల్లా ఉపాధ్యక్షులు జిన్నాలచ్చయ్య**




**మరిపెడ,మార్చి, 19(ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు,బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం తెలపడం పట్ల కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)హర్షం వ్యక్తం చేసింది. బుధవారం ఆ సంఘానికి చెందిన జిల్లా ఉపాధ్యక్షులు జిన్నలచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ.. బీసీలకు స్థానిక సంస్థల ల్లో విద్య ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ అట్లాగే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం దాన్ని స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ బిల్లును దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ ప్రక్రియ ఎక్కడ కనిపించలేదని ఇప్పటికైనా బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,ఈ బిల్లులపై చట్టబద్ధత కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అట్లాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ శాతాన్ని తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. 23

## ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

**- నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ**



**నర్సంపేట/మార్చి, 19(ప్రజాజ్యోతి):** ఆర్టీసీ డిపో ఆవరణలో ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేసిన డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ గారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వేసవి కాలంలో డ్రైవర్లు, కండక్టర్లు నిత్యం ప్రయాణికులతో రద్దిగా డ్యూటీ చేస్తున్నారు వారికి మధ్యాహ్నం సమయంలో కొంత ఉపశమనం కొరకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని ఇది వేసవి కాలం రోజు వారిగా అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

**-ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే...**



**నర్సంపేట/మార్చి, 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజాపాలన ఏడాది పూర్తి అయినా ఇచ్చిన హామీ ప్రకారం కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అమలు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పట్టణం లోని ఉన్న వార్డు లలో ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చేయడం జరిగింది ఈ సందర్బంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి మాట్లాడుతూ సిపిఎం బృందం ప్రజల వద్దకు వెళ్లి వారిని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది సర్వే బృందానికి పెన్షన్ దారులు వారి సమస్యను తెలపడం జరిగింది,వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయలు ఇస్తామని ప్రకటించి ఏడాది గడుస్తున్న కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని తెలియజేయండం జరిగిందని అన్నారు అర్హులైన పెన్షన్ దారులంతా ప్రభుత్వం కొత్తగా పెంచి ఇస్తానన్న పెన్షన్లు వస్తాయని ఆశతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని ప్రభుత్వ హామీ ప్రకారం వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులకు వితంతువుల కు 4000 రూపాయలు పెన్షన్లను ఇచ్చేందుకుగాను కప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు, కొత్త రేషన్ కార్డులు లేక అనేక సంవత్సరాల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తా మని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీల హామీలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులుజగన్నాథం కార్తీక్, గణిపాక విలియం కేరి, గణిపాక ఇంద్ర, పైస గణేష్, కానుగంటి మల్లేష్, లక్కరాజు, ఐటీపాముల వెంకన్న, రవి, మహేందర్ రాజు పాల్గొన్నారు.

# మరిపెడ అంగడి రూ.26.02లక్షలు

**-వేలంలో దక్కించుకున్న బానోతు కిషన్**



**మరిపెడ,మార్చి, 19(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ అంగడి,తాయి బజార్ ఏడాదికి ఓపెన్ వేలం బుధవారం నిర్వహించగా కున్యతండాకు చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ బానోతు కిషన్ రూ. 26. 02లక్షలకు దక్కించుకున్నట్లు మునిసిపల్ కమిషనర్ కే.నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో నలుగురు పోటీ పడగా హెూరా హెూరీగా పాట కొనసాగింది. గతేడాది మొత్తం రూ. 14. 36లక్షలు పలికిన టెండర్ వేలం ఈ సారి 12 లక్షలు అధికంగా పలకడంతో మునిసిపాలిటీకి కాస్తా ఆదాయం పెరిగింది. టెండర్ గెలుచుకున్న వారు మొత్తంలో 1/3 నగదు మునిసిపాలిటీకి వారం రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా తొలుత రూ. 3. 58లక్షలు పాట దక్కించుకున్న ముందస్తుగా చెల్లించారని మిగత నగదు,తొమ్మిది చెక్కులు,స్టాంప్ డ్యూటీ ఛార్జీలు చెల్లించి వారం లోగా మునిసిపాలిటీకి అందిస్తే ఏప్రిల్ 1వ తేదీ నుంచి వారికి అప్పగిస్తామన్నారు. లేని పక్షంలో నిర్ణిత గడువు ముగిశాకా మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం ముందస్తుగా చెల్లించిన నగదు రీఫండ్ చేయటం ఉండదని,మళ్లీ టెండర్లను పిలవటం జరుగుతుందన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని చిత్రపటాలకు పాలాభిషేకం



**రాయపర్తి ,మార్చి, 19(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే అత్యంత శాస్త్రీయంగా పారదర్శకంగా కుల గణన చేసి , విద్య, ఉద్యోగం ,రాజకీయాలలో 42% బీసీ రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పించి,మరియు దశాబ్దాలుగా కొనసాగిన ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లుకు సభ ఆమోదం చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని. ఝాన్సీ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిత్ర పటాలకు బుధవారం పాలభిషేకం చేసి,రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి,మరియు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపి సంబారాలు చేసుకున్న కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. బి ఈ సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి ,మాట్లాడు తూఎన్నో సంవత్సరాల ప్రజల ఆకాం క్షను ప్రభుత్వం నెరవేర్చిందని, విద్య ఉద్యోగం రాజకీయాలలో గ్రామీ ణ, పట్టణ ,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు బిల్లులను ప్రవేశపెట్టిం దని,రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తు ఒదని, రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని వర్గాలుగా అభివృద్ధి చెందుతుందని, రాను న్న రోజుల్లో మిగిలిన అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ పీ. కృష్ణమా చార్యుల పాల్గొన్నారు. 6

## రాయపర్తి అంగడి (సంత )వేలం 3.96 లక్షలు



**రాయపర్తి ,మార్చి, 19 (ప్రజాజ్యోతి):** రాయపర్తి మండల కేంద్రంలోని రాయపర్తి గ్రామపంచాయతీలో బుధవారం వారాంతపు సంత అంగడి వేలం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ శ్రీనివాస్ సమక్షంలో అంగడి సంత వేళము నిర్వహించారు. కాగా ఈ వేళములో 8 మంది పోటీ దారులు పాల్గొన్నారు. ఒక్కొక్కరు 500 రూపాయలు వేలంలో పాల్గొనడానికి ఫీజుతో పాటు 50 వేల రూపాయలు డిపాజిట్ చేశారు. సుమారు 11:30 ప్రాంతంలో ప్రారంభమైన వేలము/కం టెండర్లో 8 మంది పాల్గొనగా వేలం లేబర్తి గ్రామానికి చెందిన భద్రాద్రి 3 లక్షల 96 వేలకు టెండర్ దక్కించుకున్నారు. గత సంవత్సరంలో 2024బిబి 25 లో 4 లక్షల3 వేలు పలికిన వేలంపాట 2025బి26 సంవత్సరానికి నిర్వహించిన పోటీలో ఏడు లక్షల రూపాయలు నష్టంతో 3.96 లక్షలకు చేజెక్కించుకున్నారు. ఈ వేలం పాటలో పాడిన ధరకు 4వంతుగ్రామపంచాయతీకి చెల్లించారు. మిగతా సొమ్మును 9 వాయిదాలలో చెల్లించవలసిందిగా కోరారు. వేలం పాటలో పాల్గొన్న వారు చిన్నాల భద్రాద్రి, రామారావు, కొత్తపెల్లి ప్రభాకర్, చిన్నాల ధనుంజయ, పురం అనిల్ కుమార్, ఎండి. ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లేపు వినోద్ కరబర్ రామచంద్రయ్య రాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్,లివారి పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**-సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి**



**కొత్తగూడ మార్చి, 19(ప్రజాజ్యోతి):** నిజమైన స్వతంత్రం కోసం ఉద్యమి ంచి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుకు దేవుల స్ఫూర్తితో యువత పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడ మండల కేంద్రంలోని జివిల్ నగర్ లో (పి వై ఎల్) (పి డి ఎస్ యు) రాష్ట్ర కమిటీ ల పిలుపులో భాగంగా భగత్ సింగ్ రాజగురు సుకుదేవుల 94వ వర్ధంతిని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగి ంది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం యుక్త వయసులో ఉన్న భగత్ సింగ్ లాంటి వారు అనేక మంది విప్లవ వీరులు ఉరికంబానికెక్కడం జరిగింద ని అన్నారు. తెల్ల దొరలు వెళ్లి నల్ల దొరలు గద్దెనెక్కే బూటకపు స్వతంత్రం వద్దు అంటూ గర్జించి సామ్యవాద, సోషలిస్టు దేశం కావాలంటూ నినదించిన మహా గొప్ప వీరులని అన్నారు. కులం, మతం వద్దు అంటూ అందరూ సమానమే అంటూ సమ సమాజం కోసం కలలుగన్న మహా గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. నేడు దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తూ దేశాన్ని రక్తపాతం లోకి కేంద్ర ప్రభుత్వం నెట్టుతుందని ఆరోపించారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ల మధ్యన విభేదాలు సృష్టించి గొడవలు సృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టించడం జరుగుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు వేలకోట్ల రూపాలు దోచిపెడుతున్నారని ఆరోపి ంచారు. ఇప్పటికైనా యువత, విద్యార్థులు ఆలోచించి కుల, మత, దోపిడి లేని నవ సమాజాన్ని నిర్మిం చుకునే బాధ్యత తమ పై ఉందని కోరారు. కొత్తగూడ, గంగారం సం యుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనం ప్రబాకరన్న, సహాయ కార్య దర్శి ల్యాదల్ల రాజు, కంగాల పాపన్న, రజాబోయిన రాజు, అశోక్, రవి, కొమ్మన్న, రామ్మూర్తి, సారన్న, జితేందర్, పాల్గొన్నారు.

## 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా కడుతున్న నిర్మాణాలను ఆపాలి :121 భూ పోరాట కమిటీ రామ్ నగర్ కాలనీ నర్సంపేట

**- ఎమ్మార్వో, మున్సిపాలిటీ కార్యాలలలో వినతి పత్రాలు అందజేసిన భూ పోరాట కమిటీ సభ్యులు**





**నర్సంపేటమార్చి, 19 (ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు లో గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇటువంటి ఇంటి పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని రాంనగర్ భూ పోరాట కమిటీ సభ్యులు నర్సంపేట తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమిలో గతంలో ఉండడానికి ఇంటి స్థలం లేక దళితులు గుడిసెలు వేసుకుంటే అక్రమంగా గుడిసెలు వేశారని 22 మందిపై కేసులు బనాయించిన ప్రభుత్వ అధికారులు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు "పెద్దోడికి ఒక న్యాయం పేదోడికి మరో న్యాయమా" అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులకు మరియు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చి 121 ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను కలుస్తున్న దళిత నాయకులు ఎవరిని బెదిరించక ముందే మీరు ప్రభుత్వ భూమి లోకి వెళ్లి నిర్మాణాలను చేపడుతున్న వారిని బెదిరించడం ఏంటని మీకు ఏమి హక్కు ఉందని పోలీసులు పోలీస్ స్టేషన్కు పిలిచి బెదిరింపులకు పాల్పడడమే కాకా అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు లక్ష్మణ్ నాయక్ దగ్గర ఉండి అక్రమ నిర్మాణాలను నిర్మిస్తుంటే లక్ష్మణ్ నాయక్ కు ఏం అవసరం అని దళిత నాయకులు పోలీసులను ప్రశ్నించగా సమాధానంగా సదరు ఎస్సై ఆయన మండల పార్టీ అధ్యక్షుడు ఆయన అక్కడికి పోతే తప్పేంటి ఎక్కడికైనా వెళతాడు అంటూ కపట ప్రేమ చూపిస్తున్న ఎస్సై మాటల వెనకాల ఆంతర్యం ఏంటని దళిత నాయకులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఆ నిర్మాణాలను ఆపి దళితులకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకాపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అది తీవ్ర రూపం దాల్చకముందే అధికారులు పరిష్కారాన్ని చూపాలని భూ పోరాట కమిటీ సభ్యులు అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద ప్రకాష్, మాదాసి సదానందం, తడుగుల విజయ్,వేల్పుగొండ రాజు, ఆగరాపు స్వామి, బాణాల శీను, గణిపాక రవితేజ,మంద ప్రభాకర్,బాణాల రమేష్, గాదే ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల బహుమానం



**మంగపేట,మార్చి, 19(ప్రజాజ్యోతి):** మంగపేట ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాదాపు 40,000 రూపాయల విలువైన వాటర్ కూలర్ ను బహుమతిగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో కోరం శ్రీనివాస్, హిదయతుల్లా, బిర్మోట అజయ్, పసుపులేటి సురేష్, బాబా, వడ్లకొండ బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జి ఎం కు వినతిపత్రం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు



**గణపురం మార్చి, 19(ప్రజాజ్యోతి):** గణపురం మండలం బసరాజు పల్లి8 ఇంక్లైన్కుృతి చేందిన కార్మికుని గూర్చి ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు,భూపా లపల్లి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో గని ఆవరణలో చనిపోయినటువంటి నూనె వెంకటేష్ మృతిని మైన్ ఆక్సిడెంట్ గా పరిగణించాలని సంస్థ ద్వారా రావాల్సినటువంటి మ్యాచింగ్ గ్రాండ్ 15 లక్షల రూపాయలను ఇతర బెనిఫిట్స్ ను ఇవ్వాలని భూపాలపల్లి జనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, వేణుగోపాల్, బ్రాంచ్ సెక్రటరీలు కుడుదుల శంకర్, అలీమ్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల రాయమల్లు, సోతుకు సమ్మయ్య భరత్ శ్రీను, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పార్టీ ఇంచార్జి ఝాన్సి రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



**కొడకండ్ల /మార్చి, 19(ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు క్షీరాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన, బిల్లు చరిత్రాత్మక, విజయమని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రేవంత్ రెడ్డి, పకడ్బందీ సమాచారం తీసుకొని బీసీ, కుల గణన, చేపడితే, బీసీల జనాభా 56% తేలిందని అన్నారు, మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ బీసీలకు వెన్నుదన్ను ఉంటుందని కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో మాట ఇచ్చిన ప్రకారం, మాట నిలబెట్టుకుని 42% రిజర్వేషన్లు అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,పాలకుర్తి నియోజకవర్గం, ఎన్ఎస్ యుఐ నాయకులు హరిగోపాల్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య మండల యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకన్న, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు రవీందర్,ఏఎంసి డైరెక్టర్లు, దేశగాని నాగరాజు, భత్తుల వెంకన్న, వలబోజు రమేష్, నామాల ఈదయ్య, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 29

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం




**వాజేడు, మార్చి, 19(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఆనందరావు అధ్యక్షతన ఉపాధ్యాయుడు స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో అంబరానంటిన సంబరాలతో విద్యార్థుల నృత్యాలు, పాటలతో అలరించి ఈ సమావేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు వారియొక్క గత స్మృతులను, అనుభవాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉన్నటువంటి బంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పాఠశాల విద్య పూర్తయిన అనంతరం ఉన్నత విద్య కోసమై కళాశాలలో చేరి మంచిగా చదువుకొని విద్యావంతులై ఈ గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. అలాగే గతంలో ఈ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లినటువంటి కుడుముల వంశీ ని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని పరీక్ష రాయబోయేటటువంటి పదవ తరగతి విద్యార్థులకు చిలుకూరి బాలాజీ స్వచ్ఛంద సంస్థ వారు పంపించిన పెన్నులను విద్యార్థులకు బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బహుకరించి పరీక్షలను చక్కగా రాసి మంచి మార్కులను తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లగురుకుల మల్లయ్య, కోకిల శ్రీరంగం, రాజేష్ సిండే, ఆనందం, కుమార్ బాబు, కంచు ప్రభాకర్, శ్రీకాంత్, రాజ్యలక్ష్మి, అమ్మాజీ రాణి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల రూరల్ ,మార్చి, 19(ప్రజాజ్యోతి):**
మండలంలోని లక్ష్మకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చుక్కాకిష్టయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులుకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ కుటుంబానికి అన్ని విధమైన సహాయాన్ని అందించడంతో పాటు అండగా ఉంటుందని ధైర్యం నింపుతూ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అంజయ్య తో పాటు రవీందర్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు తో సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలి



**గార్ల, మార్చి, 19(ప్రజాజ్యోతి):**
నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నికి దరఖాస్తు చేయుటకు రేషన్ కార్డుతో మూడి పెట్టడం వలన రేషన్ కార్డు లేని పేదలు ఎంతో ఆందోళనకు గురి అవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న తెలిపారు. వారు మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సం. లలో ఒక్కరేషన్ కార్డు కూడా ఇవ్వలేదని నేడు ఈ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచిన ఎటువంటి నూతన రేషన్ కా ర్డులు జారీ చేయలేదని పోరాడి సాధించుకున్న తెలంగాణ లో నిరుపేదలకు నిరుద్యో గులకు అవకాశాలు లేకుండా పోయాయని తెలిపారు. నిరుపేద నిరుద్యో గుల కు ఎంతగానో ఉపయోగ పడే ఈ పథకం, రేషన్ కార్డులు లేక ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుద్యోగుల ఈ అవకాశాన్నీ వినియోగించుకోలేక పోతు న్నారు. ప్రభుత్వం తక్షణ మే స్పందించి రేషన్ కార్డులకు సంబంధం లేకుండా దరఖా స్తులను స్వీకరించాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఉద్యమిస్తారు అన్ని తెలిపారు. 46

## పొలం బాట కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్ఫార్మర్ల పరిశీలన



**వాజేడు, మార్చి, 19(ప్రజాజ్యోతి):**
పొలం బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ వెంకటాపురం ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి, వాజేడు మండల ఏఈ హర్షద్ అహమ్మద్ లు మండలంలోని చంద్రు పట్ల గ్రామంలోగల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం సందర్భంగా ఏడిఈ స్వామి రెడ్డి మాట్లాడుతూ రైతులు విధిగా మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని, కెపాసిటర్ల వల్ల విద్యుత్ లైన్లపైన, ట్రాన్స్ఫార్మర్ల పైన అధికలోడు పడకుండా ఉంటుందని, దానితో మోటర్లు క్రమ పద్ధతిలో నడుస్తాయని, ట్రాన్స్ఫార్మర్లు కూడా చక్కగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు




**మరిపెడ,మార్చి, 19(ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపల్ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు అనంతరావు అధ్యక్ష తన 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కో లు పలికారు. ఈ సమావేశంలో ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా ర్థినీ విద్యార్థులు ఇప్పటికే స్పెషల్ టెస్టులు,గ్రాండ్ టెస్ట్,ఓఎంఆర్ విధానంలో ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా రాసి ఉన్నార ని,ఈ అనుభవంతో ఫైనల్ ఎగ్జామ్స్ కూడా బాగా రాసి 100% ఉత్తీర్ణుల వుతారని అన్నారు. పరీక్షలలో విద్యా ర్థులు సమయపాలన పాటించాలని కోరారు. పరీక్షలు బాగా రాసి తల్లిదం డ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సమావే శానికి విచ్చేసిన రేపల్లె యాదయ్య శాంతినికేతన్ పాఠశాల అధిపతి, మరిపెడ మాజీ ఉపాధ్యాయులు మరి పెడ పాఠశాలకు 7000 రూపాయల ఖరీదైన 10 కుర్చీలను బహుకరి ంచారు. అలాగే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థికి 5000 రూపాయలు మరియు ఏ కళాశాలలో చదివితే ఆ కళాశాలకు సంబంధించిన యూనిఫామ్ అందజ ేస్తానని ప్రకటించారు. ప్రధానోపా ధ్యాయులు వారి దాతృత్వాన్ని ప్రశంస ించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థు లు వారి యొక్క అనుభవాలను పంచు కున్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు తగు సూచనలు,సలహాలు అందజేశారు. అలాగే విద్యార్థులకు హాల్ టికెట్ మరియు ఎగ్జామినేషన్ కిట్స్ అందజేయడం జరిగింది. స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మో హన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి,దేవుల శ్రీశైలం,నెహ్రూ, ప్రకాష్,స్వప్న,శౌరి,రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు సారయ్య ,సురేష్, జహెదా, బాబురావు,అనిత రాజకుమారి,సుధ, మంజుశ్రీ,భువ నేశ్వరి, శంకర్ లు పాల్గొన్నారు.

## పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం




**నర్సంపేట/మార్చి, 19(ప్రజాజ్యోతి):**
ఏంజీఎం హాస్పిటల్ ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్ పరిస్థితులపై చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందేర్ రెడ్డి అలాగే ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పేదవారు నర్సంపేట ప్రాంతం నుండి వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ లో చేరడం జరుగుతుంది, కానీ హాస్పిటల్ లో కావలసిన సదుపాయాలు లేక హాస్పిటల్ లో పట్టించుకునే వారు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే అక్కడ సరిగ్గా వైద్యం అందగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఉండవలసి వస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ తమ ప్రాణాలను కాపాడుకోవడంకోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటూ ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే సరైన సదుపాయాలు లేక తన ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని తెలియక పేద ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడం జరిగింది. కావున ఇప్పటికైనా ప్రజా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం అధ్వర్యంలో ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి




**గార్ల,మార్చి, 19(ప్రజాజ్యోతి):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజం నవాబు,పెత్తందార్లు, భూస్వాములపై మాటలతో తూటాలు పేల్చిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. స్దానిక మంగపతిరావు భవనం లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నత వర్గం లో జన్మించిన మల్లు స్వరాజ్యం చిన్నతనం నుంచే పోరాట తత్వాన్ని అలవరచుకొని కమ్యూనిస్టు పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ నాటి తరం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహనీయుల తో సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు భూమి ని పంచ డం, తెలంగాణ ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయడంలో తనదైన పాత్ర పోషించారని అన్నా రు. రజాకార్లకు మట్టి కరిపించేందుకు సాయుధ దళం లో తుపాకి పట్టిన స్వరాజ్యం, సివి ఎం పార్టీ ఎమ్మెల్యే గా అసెంబ్లీ లో ప్రజల సమస్యల పై తుపాకి తూటాల లాంటి మాట లతో ప్రభుత్వాన్ని నిలదిసిన ధైర్యశాలి అన్నారు. స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలు, సిపిఎం శ్రేణులు దోపిడీ ప్రభుత్వాలు అ నుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లపై పోరాడా లని అన్నారు. సిపిఎం మండల నాయకులు, తాళ్లపల్లి రమా, అలవాల రామకృష్ణ, సంగు నాగరాజు, ఎస్. ఉమావతి, పద్మ,టి. నాగేశ్వర రావు,రాంబాబు,కార్మికులు ఉన్నారు.

## శ్రీ పట్టాభి రామస్వామి ఆలయానికి 150 కేజీల బియ్యం అందజేత



**గణపురంమార్చి, 19 (ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం లో ఏప్రిల్ 6తారీకు ఆదివారం జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వెంకటాపురం మండలం నారాయణగిరిపల్లి గ్రామం వాస్తవ్యులు శ్రీ దుగ్యాల నర్సింగరావు అదేవిధంగా కాలువ ఆనందం గణపురం వాస్తవ్యులు శ్రీ వెంకటేశ్వర రాజు( మెకానిక్) 150 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్లు హర్షణీయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి**



**మంగపేట, మార్చి, 19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే అత్యంత శాస్త్రీయంగా పారదర్శకంగా కుల గణన చేసి, విద్య, ఉద్యోగం ,రాజకీయాలలో 42% బీసీ రిజర్వేషన్లు కు చట్టబద్ధత కల్పిస్తూ బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలిపిన శుభ సందర్భంగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుములు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి ఏకగ్రీవ తీర్మానం ఆమోదం పొందడం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**వెంకటాపురం,మార్చి, 19(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభు త్వ అతిథి గృహం ఆవరణలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి నూతన ంగా ఎన్నికైన నూగూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ పూనెం రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,భద్రాచలం బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు మాట్లాడుతూ..ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులకు,మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ వర్గీకరణ అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులకు తెలంగాణ శాసనసభ,మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ందుకు,రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆరువేల కోట్ల తో ఐదు లక్షల మంది యువతకు లబ్ధి చేకూరే విధం గా స్వయం ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,క్యాబినెట్ మంత్రివర్గాని కి,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య,ఎంపీ బలరాం నాయక్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలి పారు. యూత్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ,మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి,మార్కెట్ కమిటీ మెంబర్ యాలం సాయి,జల్లి గంపల కళాధర్ రావు, పిల్లా రిశెట్టి మురళి, మద్దుకూరి ప్రసాద్,బంద నాగేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులమతాలకతీతం రంజాన్ మాసం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మండల కేంద్రంలోని మజీద్ లలో ఇఫ్తార్ విందు**



కుల మతాలకతీతం రంజాన్ మాసమని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని జామ మజీద్ ఫాతిమా మసీదులో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు అడ్వాన్స్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతికగా రంజాన్ మాసం నిలుస్తుంద న్నారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ బీసీ ల రిజర్వేషన్లు చరిత్రాత్మకం

**-మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట. మార్చి, 19(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లును బిసిలకు 42% రిజర్వేషన్ అసెంబ్లీలో ఆమోదిం చిన శుభసందర్భంగా ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి ప్రియతమ నాయ కులు శాసన సభ్యులు ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగి ంది. బాణా సాంచ పేల్చి అరటి పండ్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.. ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీ లో ప్రకటించి ఆమోదించడం దేశ చరిత్రలో మొదటి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. బి జె పి బి ఆర్ ఎస్ పార్టీల కు బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి బీసీ లకి ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. కార్యక్రమములో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ ఎంపిటిసి ఆవుల రాములు మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ నాయకులు చీర అశోక్ జోరు వీరయ్య గౌడ్ మల్లా రెడ్డి మెంతుల రమేష్ నారాయణ రెడ్డి ఈశ్వర్ భద్రయ్య పెద్దమ్మల రాజేందర్ కట్టస్వామి రాంచందర్ నర్సింహ రావులు హంస భద్రయ్య పెండ్లి రాజేందర్ మారెల్లి కుమారస్వామి ఆకుల అశోక్ ఆయా గ్రామాల అధ్యక్షులు తిరుపతి రెడ్డి బాలు నాయక్ ప్రభాకర్ గోవింద్ నాయక్ రాజ శేఖర్ కుమారస్వామి హనుమ నాయక్ నర్సియా ఈర్యా నాయక్ రమేష్ శంకర్ మహేందర్ రవి నాయక్ మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్కరాజు రాకేష్ పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలి

**-మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్**



**రఘునాథపల్లి, మార్చి, 19(ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ, గౌడ సంఘం జిల్లా నాయకులు లక్ష్మయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 21న జనగామ కలెక్టరేట్ వద్ద పాపన్న జిల్లా సాధన కోసం ధర్నా వాల్ పోస్టర్లను బుధవారము మండల కేంద్రంలోని గౌడ సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించారు. లక్ష్మి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభు త్వము వెంటనే గెజిట్ విడుదల చేసి జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. పాపన్న జిల్లా పేరు నామకరణం చేసే వరకు గౌడ సంఘాలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు మద్దతిచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్లా రవి గౌడ్ గైని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, బాల్న శ్రీనివాస్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ స్టేషనరీ ఉచిత బహుకరణ



**నర్సంపేట/మార్చి, 19(ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణం జిల్లా ప్రజా పరిషత్తు మోడల్ స్కూల్ ప్రాంగణం యందు భారతి మహిళా మండలి నర్సంపేట అధ్యక్షులు పేరుకు కరుణ చేతుల మీదుగా కీర్తిశేషులు పేరుక ఉపేంద్రం గారి జ్ఞాపకార్థం 60 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడు స్టేషనరీ బహుకరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పేరుక కరుణ మాట్లాడుతూ కీర్తిశేషులు ఉపేంద్రం ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల భావితరాల కు వెలుగు బాట అయ్యారు వారి జ్ఞాపకాలు స్మరిస్తూ విద్యార్థిని విద్యార్థులు మీ భవిష్యత్తు మలుపు తిరిగే ఘట్టం పదవ తరగతి పరీక్ష లోమంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు గుర్రపు అరుణ నల్ల భారతి గుడిపుడి అరుణ దుర్గ భవాని నాగేల్లి విజయలక్ష్మిభాగ్యమ్మ శాంత కుమారి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**మంగపేట, మార్చి, 19(ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఇష్టపడి చదువుతూ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మంగపేట మండల విద్యాశాఖ అధికారి మరియు మంగపేట ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు పొదెం మేనక అన్నారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా హెూప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మండల కేంద్రానికి చెందిన జవంగుల రవీందర్ హాజరై వారి తండ్రి జ్ఞాపకార్థం 10వ తరగతి పరీక్షలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు మరియు పెన్సిల్ లను అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో హెూప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**శాయంపేట మార్చి, 19(ప్రజాజ్యోతి):** కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన మిర్యాల ఓదెలు (70 ) కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడు కొన్ని రోజుల క్రితం హాస్పటల్ వెళ్లి చికిత్స పొంది తగ్గకుంటే తిరిగి ఇంటికి వచ్చాడు, కడుపునొప్పి వచ్చినప్పుడల్లా తాత్కాలికంగా మందులు వేసుకుంటూ ఉండేవాడు, మంగళవారం తన భార్య అయినా మిరియాల సమ్మక్కవారి పెద్ద కూతురు వద్దకు చూడడానికి వెళ్ళింది. తన చిన్న కూతురు తల్లిదండ్రులతోటే ఉంటూ జీవనం కొనసాగించేది. రోజు మాదిరిగానే తండ్రికి అన్నం వండి పెట్టి తిను నాన్న అని చెప్పి తన పనికి వెళ్ళిపోయింది. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయి ఉండడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దీంతో తన తల్లికి సమాచారం అందించారు. మృతుడు భార్య అయిన సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## నాగార్జున స్కూల్ విద్యార్థులకు,పెద్దల అభినందనలు



**శాయంపేట మార్చి, 19(ప్రజాజ్యోతి):** మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఉన్నటువంటి నాగార్జున స్కూల్ విద్యార్థులు ప్రతి సోమవారం ఇంటి నుండి గుప్పెడు బియ్యం సేకరణ చేస్తూ ఉంటారు. ఇందులో భాగంగా పొదుపు చేసిన బియ్యాన్ని నిరుపేద కుటుంబానికి చెందిన వారికి ఆర్థిక సాయం చేస్తూ ఉంటారు. మంగళవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దివంగత రాయరాకుల లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు గుప్పెడు బియ్యం సేకరణ కార్యక్రమంలో భాగంగా వారు సేకరించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. దీంతో నాగార్జున స్కూల్ విద్యార్థులు చేసిన ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థులను. ఇలాంటి కార్యక్రమం నిరుపేద కుటుంబాలకు శ్రీరామ రక్ష గా నిలుస్తుందని ఇలాగే ముందుకు సాగాలని గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ పెద్దలు వారికి అభినందనలు తెలియజేశారు. 51

## ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయం




**జనగామ,మార్చి, 19(ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవతో జిల్లాలోని ప్రతి కేజీబీవి కి ఇన్సినిరేటర్ అందజేశారు. వందలాది మంది బాలికలు ఉన్న సంస్థల్లో, వారు ఉపయోగించిన శానిటరీ న్యాప్కిన్స్‌ను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రపరచడం పెద్ద సవాలు. వీటిని తొలగించడం, శుభ్రపరచడం లో కొంచెం ఆలస్యం జరిగినా, ఆరోగ్య, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలు తలెత్తకూడదని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ భావించి ప్రతీ కేజీవీబీ కి ఇన్సినిరేటర్ ను అందించారు. ఒక్కోటి 21000 రూపాయల విలువ చేసే ఈ హై క్వాలిటీ ఇన్సినరేటర్ లురోజుకు 100 నాప్కిన్స్ ను బర్న్ చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాయి. దీని వల్ల నాప్కిన్స్ నిర్వహణ తేలికగా అయిపోతుంది. ప్రతీ కేజీవీబీ కి ఇన్సినరేటర్ లను అందించినందుకు డిఈఓ, జిసిడిఓ, విద్యార్థులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. 35

# తన చేను సాగు చేసుకోనివ్వటం లేదు

**- గోస పెడుతుర్రు..న్యాయం చేయాలంటూ రైతు బాలాజీ ఆవేదన**





**మరిపెడ,మార్చి, 19(ప్రజాజ్యోతి):** తన 25గుంటల భూమిని సాగు చేసుకోనివ్వకుండా,వ్యవసాయ క్షేత్రానికి వెళ్లా మార్గాలను మూసేసి దారివ్వకుండా మూడేళ్లుగా భూమిని పడవు పడేలా చేశారు..ప్రశ్నించినా, కేసు పెట్టినా తీరు మార్చుకోకుండా చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని డక్నా తండా రైతు బాలాజీ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.బాధిత రైతు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ మునిసిపాలిటీ పరిధిలోని డక్నా తండాకు చెందిన జాటోతు బాలాజీకి తండా పరిధిలో సుమారు 2.25ఎకరాల భూమి ఉంది. ఈ వ్యవసాయ భూమికి దారి వ్యవసాయ క్షేత్రాల నుంచి ఉంది. అయితే బాలాజీకి రెండు వైపులా సరిహద్దు కలిగిన అదే తండాకు చెందిన మరో రైతు ఏడేళ్లుగా తన పలుబడి ఉపయోగించి దారి ఇవ్వకుండా సరిహద్దులు మార్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితులు తెలిపారు. ఈ క్రమంలోనే అనేక మార్లు గొడవలు జరగగా పెద్దమనుషుల సమక్షంలో కూడా పంచాయితీ చేసినా సదరు రైతు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని దాటవేశాడని ఆరోపించారు.గతంలో తమ వ్యవసాయ క్షేత్రానికి విద్యుత్ కనెక్షన్ కోసం తెచ్చిన మెటీరియల్ కూడా ధ్వంసం చేశాడని ఆరోపించాడు.ఆ క్రమంలో ప్రశ్నించగా సదరు రైతు మరో ముగ్గురితో కలిసి జాటోతు బాలాజీ పై మూకుమ్మడిగా దాడి చేసి గాయపర్చగా పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో పేషీలు నడుస్తుండగానే మళ్లీ బెదిరింపులకు దిగుతూ తన వాటర్ పైపులైన్ ధ్వంసం చేశారని,తన గెట్టును దున్ని వారి భూ భాగంలో కలుపుకునేందుకు యత్నిస్తున్నారని ప్రశ్నిస్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా చేను గెట్టులో సదరు రైతు బావి ఉండగా వానాకాలంలో బావి అంచులు కూలుతూ సుమారు 3గుంటలు బాలాజీ చేను బావిలో కలిసిందని, సిమెంట్ అంచు చేయించుకోమంటే వ్యంగ్యంగా మాట్లాడుతూ తనను మనోవేదనకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు, పోలీసులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేకుంటే చావే శరణమని బాధిత రైతు బాలాజీ,అతడి తల్లి కన్నీరుమున్నీరయ్యారు.

## వర్గీకరణ చరిత్రాత్మక విజయం

**– మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



**ఎల్కతుర్తి మార్చి, 19(ప్రజాజ్యోతి):** మాదిగల సూర్యుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ళుగా విరామం లేకుండా అకుంఠిత దీక్షతో, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన వర్గీకరణ ఉద్యమం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపటం వల్ల ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు మాదిగ జాతి నాయకులు సంతోషం తో బాణసంచా పేల్చి మంద కృష్ణమాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అందరికీ స్వీట్లు పంచారు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసి 30 ఏళ్ళుగా నిరంతరం మాదిగలను చైతన్యం చేస్తూ ఉద్యమాన్ని ఉధృతంగా నడిపినం దుకు మాదిగ జాతి మొత్తం మంద కృష్ణ మాదిగకు రుణపడి ఉంటుందని అన్నారు. ఈ విజయాన్ని దండో రా ఉద్యమం లో అసువులు బాసిన మాదిగ అమర వీరులకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, 30 ఏళ్ళుగా ఉద్యమానికి సహకారం అందించిన అన్ని వర్గాల ప్రజలకు, ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమం లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సూర్య మాదిగ అనిల్ మాదిగ రమేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయలో విద్యార్థినులకు కంటి పరీక్షలు

**-కంటి అద్దాలను పంపిణీ చేసిన డా.రాజ్ కుమార్ జాదవ్**



**గార్ల, మార్చి, 19(ప్రజాజ్యోతి):** గార్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డా . రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ గతంలో మండలంలో అన్ని పాఠశాలలో విద్యార్థులకు జరిగిన ప్రత్యేక కంటి చూపు స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, అందులో 21 రిఫ్రాక్టివ్ ఎర్రర్ అనగా కంటి చుపు సమస్యతో బాధపడుతున్న విద్యార్థినీలను గుర్తించి 21 మందికి కంటి అద్దాలను అందజేశామని ముగ్గురికి ఇతర తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతున్నవారిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం సరోజినీ దేవి కంటి ఆసుపత్రి కి పంపడం జరిగిందని విద్యార్థినిలు ఆకుకూరలు, క్యారెట్, వంటి సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటే కంటి సమస్యలనుండి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు ,ఈ ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె వైద్యులు డా. సాయి లక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా రాణి, డా. కోట్య నాయక్, సిబ్బంది తారా, సుందర్ లాల్, లెవిన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**గణపురం మార్చి, 19 (ప్రజాజ్యోతి):** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 5.70 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. 40

## త్రైత శకం(47)ను తెలుగు యుగాది క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్

**-ఎస్సై వి.ప్రవీణ్ కుమార్**



**ఎల్కతుర్తి మార్చి, 19(ప్రజాజ్యోతి):** త్రిమత ఏకైక గురు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు రూపొందించిన త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ను బుధవారం రోజున ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్. చేతుల మీదుగా త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైత శకం-47 ) లను ఆవిష్కరించారు. సీఐ పులి రమేష్ మాట్లాడుతూ. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాల సూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యేవిధంగా రూపొందించడం జరిగింది అని అన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయ సాంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్కసారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందపరచి తయారుచేసిన ఇటువంటి గొప్ప కాల సూచికలను అందించడం హర్షించదగ్గ విశేషం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, ఆంధ్రప్రభ రిపోర్టర్ జనగాని ప్రవీణ్, ఎస్ ఆర్ (6) ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ చిర్ర ఉదయచందర్, జనం న్యూస్ రిపోర్టర్ బండి. కుమారస్వామి, ఆవిష్కరణ లో పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

**-ఒక్కరోజు దీక్షను జయప్రదం చేయండి**



పాలకుర్తి / జనగామ, మార్చి 19 (ప్రజాజ్యోతి) : జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని కోరుతూ మార్చి 21 న జనగామ చౌరస్తాలో నిర్వహించనున్న ఒకరోజు దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో బుధవారం పాలకుర్తి చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ వేదిక రాష్ట్ర నాయకులు పోడిశెట్టి వెంకన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు తండ రమేష్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, కేజీ కేన్ రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని నాగన్న గౌడ్, మోకుదెబ్బ అధికార ప్రతినిధి కమ్మగాని వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు గౌడ్, నారగోని ఎల్లయ్య గౌడ్, మొకుదెబ్బ మండల అధ్యక్షులు పులి భాస్కర్ గౌడ్, బహుజన నాయకులు గాదెపాక భాస్కర్, యాదవ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ మైనార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాలలో మొదటి స్థానం



**చిట్యాలమార్చి, 19 (ప్రజాజ్యోతి):** కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి మూడు ఐదు సెమిస్టర్ యూజీ ఫలితాలలో మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీ జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచిందని కరస్పాండెంట్ కందికొండ రాజు అధ్యాపక బృందాన్ని విద్యార్థిని విద్యార్థుల ను ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ నోముల వేణు లోకేందర్ రెడ్డి మమత ప్రియతమ కుమార్ ప్రీతి రజిత శ్రీకాంత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశలు బారెడు ఆచరణ మూరెడు గత బడ్జెట్ పై శ్వేత పత్రం ప్రకటించాలి

**ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా బడ్జెట్ సవరించాలి**

**వ్యవసాయ రంగానికి కనీసం 10% కేటాయించకపోవడం శోచనీయం**

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/మార్చి, 19(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు లక్షల నాలుగువేల తొమ్మిది వందల అరవై ఐదు కోట్ల రూపాయలు బడ్జెట్ అంకెల్లో గొప్పగా కనిపిస్తున్నప్పటికీ ఆచరణలో కేటాయింపులను చూస్తే ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా లేవని, గత బడ్జెట్ కేటాయింపులపై ఖర్చులపై ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.

ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజల ఆశలను అడియాశలు చేసిందని ఈ క్రమంలో ఈ బడ్జెట్ లోనైనా హామీలన్నీ అమలయ్యే విధంగా కేటాయింపులు ఉంటాయని ఆశిస్తే ప్రజలకు శఠగోపం పెట్టారని ఆరు గ్యారెంటీలను అరకొర అమలుచేసి ప్రచారా ఆర్భాటం చేస్తున్నారని అలాగే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయ రంగానికి కేవలం 24,439 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వాస్తవ సాగుదారులకు నేటికీ 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాదని రైతు భరోసా రైతుల ఎకౌంట్లో పడలేదని ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ రైతులందరికీ వర్తింప జేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారాన్ని నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా గత బడ్జెట్ ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేసి ఎన్నికలు వచ్చిన హామీలన్నీ అమలయ్యే విధంగా బడ్జెట్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

## జీవో నెం. 64ను రద్దు చేయాలి...

**- మూడవ రోజుకు చేరిన ఏజిహెచ్ఎస్ కార్మికుల సమ్మె.**



**గార్ల, మార్చి, 19(ప్రజాజ్యోతి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ లలో డైలీ వేజ్ కార్మికులకు గొడ్డలి పెట్టు గా మారిన జీవో నెం. 64ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో డైలీ వేజ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ డైలీ వేజ్, ఓట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపి శ్రీనివాస్ మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం. 64 వలన డైలీ వేజ్ కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని, వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం ఈ జీవో వలన వేతనాలు తగ్గించడం ద్వారా గత 30 సంవత్సరాలు గా పని చేస్తున్న కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల కు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సమ్మెలో బి. వీరన్న, ఈ. సత్యం, నరసింహారావు, శోభారాణి, లక్ష్మి,సూరమ్మ, తిరుపతమ్మ,నవీన్, రమణ తదితరులు ఉన్నారు. 44

## గ్రామాలకు అభివృద్ధి చెయ్యడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

**-సురేష్ నాయక్**



**కొడకండ్ల రూరల్,మార్చి, 19(ప్రజాజ్యోతి):** గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు స్థానిక ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి ల ఆదేశానుసారం అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మండలంలోని మైదంచెరువు తండాలో ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు సురేష్ నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు రవి నాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. 25

## నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**-నిరుద్యోగులకు స్వయం ఉపాధి..**

**-6000 కోట్లతో రాజీవ్ యువ వికాస్**

**-పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, మార్చి, 19(ప్రజాజ్యోతి):** నిరుద్యోగ యువతకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిస్తుందని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ అధ్యక్షతన యువతకు 6000 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు తో పాటు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించి అండగా నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిరంతరం యువత కోసం పాటుపడుతున్నాడన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను విస్మరించిందని దుయ్యబెట్టారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసిన మోసగాళ్లు టిఆర్ఎస్ నేతలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత సమస్యలను గుర్తించి ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. యువతకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యువత అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మడిపెల్లి రాజు, యూత్ నాయకులు కమలాకర్ రెడ్డి, రాజిరెడ్డి, వినయ్, రాజు తదితర యువకులు పాల్గొన్నారు. 49

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**-అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్**

**-సంబరాలు చేసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు**



**గార్ల, మార్చి, 19(ప్రజాజ్యోతి):** గార్ల మండలం నెహ్రూ సెంటర్ లో ఈ రోజు అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్ కావటం తో మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. నిన్న రాష్ట్ర అసెంబ్లీలో... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కోసం శాంతియుత పోరాటంను గౌరవించి సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా శాసనసభ సమావేశాలో బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కి ఈ బిల్లు పై అసెంబ్లీ చర్చలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి అమరవీరుల చౌరస్తా నెహ్రూ సెంటర్ లోని ఎమ్మార్పీఎస్ జండా దగ్గర స్వీట్ పంచుకొని పటాకులు పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గార్ల మండల ఇంచార్జ్ గంట శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగల న్యాయపరమైన పోరాటానికి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు మద్దతుగా నిలబడటం న్యాయమైన తీర్పు సుప్రీంకోర్టు ఇవ్వడ ఆది నుండి వెన్నుదున్నుగా మాజీ భారత ఉపరాష్ట్రపతి ముప్పారపు వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మరియు బిజెపి నిలవడం తో మూడు దశాబ్దాల మాదిగల అసెంబ్లీ బిల్లు ద్వారా నెరవేరింది అని వీరందరికీ ఎమ్మార్పీఎస్ తరుపున న హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కొత్తపల్లి వెంకన్న, ఎమ్మార్పీఎస్ గార్ల పట్టణ అధ్యక్షులు గద్దపాటి నరసింహారావు, తిప్పారపు హనుమంతరావు, జల్లా శ్రీను కొండ్రు ముత్యం పెంటిక లాలు, మహేష్, సాయి, చెరుకుపల్లి శీను, పుల్లూరు వెంకటేశ్వర్లు, కొండ్రు జయరాజు, వెలమ కంటి వెంకన్న, ఇమ్మడి వెంకన్న, దూడే పాంగు శ్రీను, డోర్నకల్ మండల నాయకులు పుట్టల వెంకటేశ్వర్లు, స్వామి, లక్ష్మయ్య, దేశపాక మురళి కృష్ణ, రంపే గిరివర్మ, మందుల చిరంజీవి, మెరుగు వినోదలతో పాటు సిపిఎం జిల్లా నాయకులు కందునూరు శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయత బిల్లు అయితే కమీషన్ రిపోర్ట్ భయట పెట్టాలి

**-ఏకసభ్య కమిషన్ కాదు ఏకపక్ష కమిషన్**

**-మాల మహానాడు జిల్లా నాయకుడు రసమల్ల మల్లేష్**

**రఘునాథపల్లి, మార్చి, 19(ప్రజాజ్యోతి):** నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించిన సందర్భంగా ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా నాయకుడు రసమల్ల మల్లేష్ మాట్లాడుతూ మనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణబిల్లు తెరమీదికి తీసుకొచ్చారన్నారు, బీజేపీ ప్రభుత్వం పాలిస్తున్న రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అడిగే దమ్ము లేదు గానీ తెలంగాణ లో వర్గీకరణ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయమిస్తామన్నారు. వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్ అని ఎస్సీ వర్గీకరణ అనేది కేవలం మాదిగ, మాదిగ ఉపకులాల కు ఏకపక్షమైన రిపోర్టుగా ఉందన్నారు ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయత లేని బిల్లు అని నిజంగా శాస్త్రీయతే ఉంటే కమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టాలన్నారు ఎస్సీ వర్గీకరణ చేయడం, మాలల్ని అణిచివేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం వివిధ పార్టీలన్నీ ఒకటయ్యాయి అన్నారు మాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు మాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి కనీస సూచనలు చేయ పోగా ప్రభుత్వానికి తలగ్యారన్నారు మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలని, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని మాలలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాసమల్ల రాజేష్, ఎడ్ల బాలరాజు, రాసమల్ల సురేష్, రాహుల్, మధు,



తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో సిల్వర్ క్రౌన్ విద్యార్థుల ప్రతిభ



**వరంగల్ సిటీ, మార్చి, 19(ప్రజాజ్యోతి):** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో నగరంలోని రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇటీవల ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షలో తొమ్మిది మంది విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు గెలుచుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ పేరిట ప్రముఖుల చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు అవార్డులు అందజేశారు. రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు డి రిత్విక్(6వ తరగతి), జిల్లాస్థాయిలో 2వ ర్యాంకు ఎం సిద్దేశ్వర్(9వ తరగతి), ఏ లక్ష్యన్య(9వ తరగతి), 3వ ర్యాంకు ఏ నవనీత్(6వ తరగతి), జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతులను ఏ హిమ బిందు (8వ తరగతి), జీ వర్షిత్(8వ తరగతి), బి శ్వేత(9వ తరగతి), షేక్ అఫ్రీన్(8వ తరగతి), వి ప్రవీర్ చంద్ (6వ తరగతి) గెలుపొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. 19

## కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సర్ గా డాక్టర్ పివి నందకుమార్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి, 19(ప్రజాజ్యోతి):** కాలోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్స్ లర్ గా డాక్టర్ పివి నందకుమార్ రెడ్డి బుధవారం అధికారికంగా తన ఛాంబర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రతిష్టను పెంపొందించుటకు ఐక్యతతో కృషిచేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం యూనివర్సిటీలోని పలు విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు తప్పకుండా వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మల్లేశ్వర్, జాయింట్ రిజిస్టర్ డాక్టర్ రమేష్, అడ్మిషన్ కమిటీ మెంబర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ రిజిస్టర్ డాక్టర్ హేమంత్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఖాలిద్, సిబ్బంది, అభినందనలు తెలిపారు. 58

## ప్రజలకు జవాబుదారీగా పోలీస్ ఉండాలి

- ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్



**పరకాల,మార్చి, 19(ప్రజాజ్యోతి):**
ప్రజలకు పోలీసులు జవాబుదారీగా ఉండాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అన్నారు. బుధవారం వరంగల్ కమిషనర్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు .సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు అండగా ఉంటూ వివాదాస్పద విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు చేపట్టా లని, సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ,క్రైమ్ నియంత్రణకు ప్రత్యేక చర్య తీసుకోవాలని అన్నారు .అనంతరం పోలీస్ స్టేషన్ లోని పరిసర ప్రాంతాలను కలియతిరిగి సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏ సిపి సతీష్‌బాబు, సిఐ క్రాంతి కుమార్ ఈస్ట్ జోను డిసిపి అంకిత్ కుమార్ మొదటిసారి రావడంతో వారికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాల అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్ ,శివకృష్ణ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**దేవరుప్పుల, మార్చి, 19(ప్రజాజ్యోతి):**
బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ దేవరుప్పులలో కాంగ్రెస్ నేతలు బుధవారం సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**చిట్యాలమార్చి, 19(ప్రజాజ్యోతి):**
మండలంలోని నైన్ పాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖ అధికారి కోడెపాక రఘుపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ లు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన ఎండి సన విద్యార్థులకు తరగతి గదిలో పాఠాన్ని బోధించారు. ఎంఈఓ గా రేపాల శ్రేయాన్ని, ఉపాధ్యాయులుగా సాత్విక్ తనుశ్రీ అనుశ్రీ హర్షవర్ధన్ శ్రీ తేజ యువీన చైత్ర శ్రావణి సోను నిహారిక వైష్ణవి జననిలు వ్యవహరించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు బి నాగరాజు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కైరున్నీసా ఉపాధ్యాయులు శ్యాంసుందర్ విక్రముద్దీన్ సదానందం అనిల్ గవాస్కర్ హసీనా రాజేష్ లు పాల్గొన్నారు.

# బీసీ కులగనన ,ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షణీయం





### సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

**పరకాల మార్చి 19 బీ(ప్రజా జ్యోతి )**
సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ బిసి కులగనన, ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదించడం దేశ చరిత్రలో గర్వించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు .బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో బీసీ కులగనన,ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే బీసీ కులగణ కార్యక్రమాన్ని చేపట్టి బిల్లును అసెంబ్లీలో ఆమోదించడానికి అలాగే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును గౌరవించి దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించిన ఘనుడు గొప్ప ఆదర్శవాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడుతూ చరిత్రలో నిలిచిపోయే రోజు అని అన్నారు .అలాగే నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు స్వయం ఉపాధి కల్పన కోసం రాజీవ్ యువ వికాసం పేరుతో ఉపాధి అవకాశాలు నేరుగా బ్యాంకు ద్వారా లబ్ధి పొందేందుకు హామీలేని రుణాలు ఇస్తూ 80% సబ్సిడీ తో ఉపాధి కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టుకూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు సోదా రామకృష్ణ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ,కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్ కుమార్ ,మాజీ ఎంపీపీ రామ్మూర్తి ,నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్ ,నల్లెల అనిల్ ,మచ్చ సుమన్, చంద్రమౌళి, జెమిని, మహమ్మద్ ఫిరోజ్, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో...

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ పై బిల్లు ఆమోదం తెలపడంతో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఆధ్వర్యంలో సంబరాలతో స్థానిక బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల ఆకాంక్షను శాసనసభలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం గర్వించదగ్గ విషయమని అన్నారు .ఎమ్మార్పీఎస్ జాతీయ నేత మందకృష్ణ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు ,డప్పు కళాకారులు కొయ్యడ విష్ణు ,చిన్ని కృష్ణ, రమేష్ ,అభినవ్,రవీందర్,యాకూబ్,అఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి, 19(ప్రజాజ్యోతి):**
పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ ఆర్థిక సహాయంతో సెంటర్ ఫర్ అర్బన్ ,రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణ మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో బుధవారం బాలసముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుట్టు మిషన్ పంపిణి కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శిక్షణ పొందిన 378 మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ,మహిళలకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగిందని అన్నారు. మహిళలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 27న, టిఆర్ఎస్ భారీ బహిరంగ సభ ఉంటుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్ ,పెద్ది సుదర్శన్ రెడ్డి ,నాయకులు ,కార్యకర్తలు ,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.ం

